batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

10 అక్టోబర్ 2026
శనివారం

## సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్ ఇంట్లో ఎసిబి సోదాలు



మహబూబాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ పూర్తి అదనపు బాధ్యతల మేనేజర్ వాసంశెట్టి నరసింహారావు ఇంట్లో ఏసీబీ అధికా రులు సోదాలు చేస్తున్నారు. ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేశ్ ఆధ్వర్యంలో మేనేజర్ నరసింహారావు నివాసంతోపాటు,ఆయన సంబంధీకులు, బంధువు లు,బినామీల నివాసాల్లో ఏసీబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహి స్తున్నారు.

– వెబ్‌డెస్క్, బతుకమ్మ

2 లో

# మొన్న బొందం చెరువు...

కబ్జాదారులకు కాసులు... కొన్నవారికి కన్నీళ్లు

శివారు ప్రాంతాలలో నివాసాలను కట్టుకున్న వారికి ఫారెస్ట్ నోటీసులు

20014 తరువాత కబ్జాలో ఉన్నవారికి ఫారెస్ట్ కష్టాలు తప్పవా..?

# నేడు ఫారెస్ట్ ల్యాండ్



నిజామాబాద్ నగరంలోని దోడ్డికోమురయ్య కాలనీ, బాబాన్ సాహబ్ పహడ్, పేయింటర్స్ కాలనీలలో ఆటవి శాఖకు చెందిన సర్వే నంబర్ 1809లో 8 ఎకరాల 24 గుంటల భూమిలో ఇండ్లను నిర్మించుకున్నవారిని వెంటనే ఖాళీ చేయాలని ఫారెస్ట్ అధికారులు ఇటీవల నోటిసులు జారీ చేశారు. కబ్జాలో ఉన్నవారి కి 183 నివాసాలకు తాఖీదులు జారీ చేయడం. వారం రోజులలో స్పందించక పోతే కుల్చివేస్తామని తాఖీధులు అందచేశారు. దానితో పేదలు అందోళనకు గురయ్యారు. దానికి కారణం లేకపోలేదు.

శివారు ప్రాంతాలలో ప్రభుత్వ, ఆటవి భూములను తమ వద్ద పట్టాలు ఉన్నాయని కోందరు పేదలకు వేల రూపాయలకు అమ్మడం దానికి కారణం. 2004 నుంచి పేదలకు అక్కడ పట్టాలు ఇవ్వాలని కోన్ని ప్రజా సంఘాలు ప్రజా ఉధ్యమాలతో పేధలకు నివేశన స్థలాలను ఇప్పిస్తే దానిని సాకుగా చేసుకుని కోందరు ఆక్రమా ర్కులు పేధలను ఆటవి భూములలో, రెవిన్యూ భూములలో ఇండ్ల స్థలాలను అప్పగించారు. ఈ వ్యవహరంలో లక్షలాది రూపాయలు చేతులు మారాయి. ఎందుకంటే ఆయా ప్రాంతాలకు రెవిన్యూ, బల్ధియా, ఆటవి అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయకపోవడమే. ఎవైన పిర్యాదులు వచ్చినప్పుడే స్పంధించడం తరువాత మరిచిపోవడం సర్వసాధరణం. ఆటవి శాఖకు చెందిన స్థలంలో 2014 నుంచి 2026 వరకు దాదాపు 8 ఎకరాలలో వందకు పైగా ఇళ్లను, షెడ్లు, గుడిసేలను నిర్మించుకుంటే ఆటవిశాఖ ఎందుకు స్పందిచలేదు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.నిజామాబాద్ నగర శివారు ప్రాంతం లో ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ నివాసాలు కట్టుకున్నవారిని నోటిసులు ఇవ్వడంతో మరోసారి చర్చలోకి వచ్చింది.

–నిజామాబాద్, బతుకమ్మ

2 లో




మానసిక దివ్యాంగుల పాఠశాల ఏర్పాటులో

## సిద్ధయ్య జ్యోతిల కృషి

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నీలిమా

మానసిక దివ్యాంగులను పెంచడం చెప్పినంత సులభం కాదు కానీ తలుచుకుంటే అది పెద్ద కష్టం కూడా కాదు అని సీనియర్ సివిల్ జడ్జి , జిల్లా న్యాయ సేవాధికాం సంస్థ కార్యదర్శి నీలిమ ముద్దసాని అన్నారు. శుక్రవారం స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి దివ్యాంగుల పాఠశాలలో

– నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ

మిగితా..2 లో

ఉద్యమకారులను...
అమర వీరుల కుటుంబాలకు

## సన్మానం



2 లో



### ఎల్‌నినో ప్రభావంపై 12న సీఎం అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

2 లో

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ నెల 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

– హైదరబాద్, బతుకమ్మ

## కెఓఎస్‌లో దసరా వేడుకలు



ఘనంగా బతుకమ్మ సంబరాలు

2 లో

నగరంలోని కాకతీయ ఓలంపీయాడ్ స్కూల్స్ (కేఓఎస్ విద్యాసంస్థల్లో) బతుకమ్మ, దసరా పండుగ వేడుకలు ముందస్థుగా నిర్వహించారు. శుక్రవారంఉపాధ్యాయులు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ విభాగం అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు సంయుక్తంగా శ్రమించి వినూత్న దుర్గాదేవి విగ్రహాలను రూపొందించి అందరి ప్రశంసలు అందుకున్నారు.

– ఇందూర్, బతుకమ్మ



# మొన్న బొందం చెరువు... నేడు ఫారెస్ట్ ల్యాండ్

నగరంలోని 10,11,12,13 డివిజన్ లు అనగానే పేధలకు ఓకప్పుడు కేటాయించిన నివాస స్థలాలు, బీడి కార్మీకులు, హమాలీలు, చాట కార్మీకులు, దడువాయి కార్మీకులు, ఎలక్ట్రిషియన్ లు, పేయింటర్ లకు, డ్రైవర్ లకు కేటాయించిన స్థలాలు గుర్తుకు వస్తాయి. ధక్షిణ మండలంలో 2004 లో అప్పటి ప్రభుత్వం పేధలకు ఇండ్ల స్థలాలను కేటాయించగా అందులో నకిలీలు పుట్టుకరాగా 2012 లొ వాటిలో దాదాపు 1200 కు పైగా పట్టాలను రద్దు చేశారు. కాని ఆక్రమణలు, పట్టాల విక్రయాల దీందా ఆగలేదు. కోందరు లీడర్లు సర్కారు భూముల్లో వేంచర్లు వేసి పట్టాలను విక్రయిస్తే, మరికోందరు పట్టా భూముల సర్వే నంబర్ లతో సర్కారు భూమిని చెరబట్టి అమ్మకాలు చేశారు. కోందరికి అక్కడ పేధలకు స్థలాలను అమ్మడం రియల్ ఎస్టేట్ గా మారిందంటే అతీశయోక్తి కాదు. పార్టిలు ఉంటాయి పోతాయి చంటిగాడు లోకల్ అన్నచంధంగా ప్రభుత్వ, ఆటవి, నీటి పారుధల శాఖ భూములను తెగనమ్ముకోవడం రివాజుగా మారింది. చిక్కు వచ్చిందంతా అక్కడ పట్టాలు ఉన్నాయని, ఫలానా లీడర్ చెప్పడని, కరేంటు, నీటి సౌకర్యం ఉందని ఇండ్లు కట్టుకుంటున్న వారికి అకస్మాత్తుగా ఇండ్లు ఖాళి చేయాలని, కుల్చేస్తామని నోటిసులు రావడమే అసలు సమస్యగా చెప్పాలి.నిజామాబాద్ నగర శివారులోని నాగారం 10 వ డివిజన్ లో బోందం చెరువును ఆక్రమించి కట్టుకున్న ఇళ్లను రెవిన్యూ, బల్దియా, నీటి పారుధల శాఖ, పోలిస్ బలగాలతో కుల్చివేశారు. ఎలాంటి నోటిసులు లేకుండా 2024 అగస్టు 17న దాదాపు 45 ఇండ్లను బుల్డోజర్ లతో కుల్చివేశారు. పట్టాలు ఉన్నాయని, పక్క ఇండ్లు నిర్మించుకున్నవారిని వదల కుండా ఫుల్ ట్యాంక్ లేవల్(ఎఫ్ టిఎల్) లో ఉన్నారని నిర్థాక్షిణ్యంగా పేదలు, మద్య తరగతి వారు నిర్మించుకున్న అశల సౌదాలను కుల్చివేశారు. అయితే బాధితులు తమకు పట్టాలు ఉన్నాయని, తాము కోనుగోలు చేశామని న్యాయం చేయాలని పోలిస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. దానితో పోలిసులు విచారణ జరిపి 11 మంది బాధ్యులను గుర్తించి పట్టాలను తయారు చేసి అమ్మేసిన వారికి గుర్తించి కేసులు నమోదు చేసి, కోందరిని కట కటాల పాలు చేశారు. కాని ఇప్పుడు ఆటవి శివారు ప్రాంతంలో కోందరు లీడర్లకు డబ్బులు ఇచ్చి ఇండ్లు కట్టుకున్న 183 మందికి ఆటవి శాఖ నోటీసులు ఇవ్వడం కలకలం రేపింది. ఈ విషయంలో అక్కడ ప్రజా సంఘాల అధ్వర్యంలో నిరసనలు చేశారు. కాని ఆటవి అదికారులు తమ ప్రాంతంలో నివాసాలను ఎర్పర్చుకున్న వారి విషయంలో వెనక్కి తగ్గడం లేదు. రిజర్వు ఫారేస్ట్ ప్రాంతంలో ఇండ్లు కట్టుకున్న వారు ఇచ్చే నోటిసులకు సమాదానాలపై వారి భవితవ్యం అదారపడి ఉంది. ఇటివల కాలంలో ఆటవి భూములను శివారు రెవిన్యూ భూములు చూపుతు, రికార్డులను తారు మారు చేసి, తప్పుడు మ్యాప్ లతో రిజిస్ట్రేషన్ జరిపిన విషయం బహిర్గతం కావడంతోనే నోటిసుల వ్యవహారం జరుగుతుందని సమాచారం. ఆటవి శాఖాధికారులు తమ రిజర్వు భూమిలో ఇండ్లను నిర్మించుకున్న వారి విషయంలో కఠినంగా వ్యవహరించనున్నారనే వాధనలు పేధలను అందోళన కలిగిస్తున్నాయి. మరో బోందం చెరువు కబ్జాల మాదిరిగా ఎక్కడ ఇండ్లను కుల్చివేస్తారో అనీ భయపడుతున్నారు.

# కెబీఎస్‌లో దసరా వేడుకలు

ఈ వేడుకల్లో ప్రధానంగా 7 ఫీట్ల ఎత్తు కలిగి, తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ప్రతిబింబించే దుర్గాదేవి ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో నవదుర్గమాతలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దుర్గాదేవీ పరాశక్తి స్వరూపం. ముఖ్యంగా స్త్రీ శక్తికి చిహ్నంగా నిలుస్తూ, భక్తులలో ఆత్మవిశ్వాసం, ధృడ సంకల్పాన్ని పెంపొందిస్తుంది. నవరాత్రులలో అమ్మవారిని బాలా త్రిపుర సుందరి, గాయత్రి, అన్నపూర్ణ, లలితా త్రిపుర సుందరి, సరస్వతి, లక్ష్మి, మహిషాసుర మర్ధిని వంటి వివిధ రూపాలలో ఆరాధిస్తారు. ఈ విధంగా తొమ్మిది రోజుల్లో తొమ్మిది అవతారాలలో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఆకట్టుకున్న. ఈ వేడుకల్లో ఐ 20 అధ్యాపకులు విద్యార్థులు తయారు చేసిన రోబోటిక్ దుర్గమాత ఎంతో ఆకట్టుకుంది. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ని ప్రతిబింబించేలా రూపొందించిన ఈ ప్రతిమ విద్యార్థుల భక్తికి, తెలివికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా బతుకమ్మ సంబరాలను కూడా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని అడి, పాడారు.. ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ... "చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ప్రతీ సంవత్సరం ఈ వేడుకలు జరుపుకుంటాము. విద్యార్థులు ఎల్లప్పుడూ మంచి మార్గంలో నడవాలి. అధ్యాపకులు వారికి సరైన దిశానిర్దేశం చేస్తూ, తద్వారా భావి భారత పౌరులై దేశానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని? విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థుల్లో విద్యాబుద్ధులతో పాటు దేశభక్తి, రాష్ట్రాభిమానం మరియు సంస్కృతీ సాంప్రదాయాలపై అవగాహన పెంచేందుకే



ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్లు రాజా, తేజస్వినీ, రామోజీరావు, కాకతీయ విద్యాసంస్థల విద్యార్థినీ, విద్యార్థులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ముందస్తుగా దసరా-బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో ఘనంగా జరిగిన ఈ వేడుక సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల ఛైర్మన్ సి. హెచ్. విజయలక్ష్మి జిల్లా విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా అధ్యాపకులకు, జిల్లా తల్లిదండ్రులకు, జిల్లా ప్రజలందరికీ మంచి జరగాలని, అన్నీ విజయాలు దక్కాలని ఆశిస్తూ ముందస్తు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాళ్లు రణదీశ్, సందీప్, గిరిధర్, చంద్రశేఖర్, భావన, ఫణీందర్, రాజ్ కిరణ్, విపిన్, నటరాజ్, సంతోష్, సుచరిత, రాఘవేంద్ర ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు



# మానసిక దివ్యాంగుల పాఠశాల ఏర్పాటులో సిద్ధయ్య జ్యోతిల కృషి



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ , స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి నీలిమ ముద్దసాని ముఖ్య అతిథిగా హాజరై దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ..చాలామంది దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు మా పిల్లలతో మేము పోరాడుతున్నాము అనుకోవద్దు వారిని ఆదుకోవడానికి ,సేవ చేయడానికి స్నేహ సొసైటీ లాంటి సంస్థలు సమాజం మీకు అండగా ఉంటుందని మర్చిపోవద్దు అన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఉన్నప్పుడు దేవుడు ఇబ్బందుల్లో ఉన్న వారికి సహాయం చేయడానికి ఎవరో ఒక రూపంలో మన దగ్గరకు పంపిస్తాడు అలాగే దేవుడు సిద్ధయ్య జ్యోతిల రూపంలో మీ పిల్లల సహాయం కోసం పంపించాడు అని తెలిపారు. మానసిక ఆరోగ్యం పట్ల సమాజంలో అవగాహన లేని రోజుల్లో ఒక మానసిక వికలాంగుల పాఠశాల ఏర్పాటు చేయాలంటే సిద్ధయ్య జ్యోతిలు ఎంతో శ్రమపడి ఉంటారు,వారి శ్రమకు ఫలితమే నేడు అనేకమంది దివ్యాంగులు విద్యను ఇతర సేవలను అందుకో గలుగుతున్నారు అని గుర్తు చేసి వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులను నేను కోరేది ఒకటే మీరు ఎవరైనా వికలాంగులు చూస్తే వారికి తప్పకుండా సలహాలు ఇచ్చి వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించండి దానివల్ల ఆ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుంది. నేను జిల్లాలో చాలామంది దివ్యాంగ బాలలు వారికి ఉన్న వైకల్యం కాక ఇతర వైకల్యం కలిగిన సర్టిఫికెట్లు పొందారని వాటిని పిలిపించి వారికి సరైన సర్టిఫికెట్లు అందేలా సహాయం చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ దివ్యాంగ బాలలను అతి చిన్న వయసులోనే గుర్తించి వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించడం ద్వారా లేదా వారికి సరి అయిన శిక్షణ అందించడం ద్వారా వారిలో వైకల్యం పెరగకుండా కాపాడుకోవచ్చు అన్నారు. మహిళలు గర్భిణీలుగా ఉన్నప్పుడు వారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ఉపసంచాలకులు పురుషోత్తమ నాయక్,మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇన్నమూరి రవితేజ,స్నేహ సొసైటీ కార్యదర్శి ,అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి,మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి,టాటా ఇన్సూరెన్స్ మేనేజర్ సాయిరాం ,రాజశ్రీ,బాలాజీ,సత్యనారాయణమూర్తి,సుమన్,మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై 12న సీఎం అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, పెరిగిన విద్యుత్ డిమాండ్, తక్షణ అవసరాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే 17 శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా, దాదాపు 235 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కరువు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ. 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరింది. వర్షాభావ ప్రాంతాల్లో చేపట్టాల్సిన సహాయక చర్యలు, ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం రూపొందించిన కార్యాచరణ, అఖిలపక్ష సమావేశం, రైతు సంఘాలు, వివిధ రంగాల నిపుణుల సలహాలు, సూచనలపై ముఖ్యమంత్రి గ నిర్వహించే సమావేశంలో చర్చించే అవకాశముంది.

## సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్ ఇంట్లో ఎసిబి సోదాలు

ఆదాయానికి మించి అస్తులు కుడబెట్టారని సమచారం మేరకు శుక్రవారం అవినీతి నిరోధక శాఖా సివిల్ సప్లై మేనేజర్ కు సంబం ధించిన ఖమ్మం, మహబూబాబాద్,సూర్యా పేట,హైదరాబాద్ తదితర మొత్తం ఏడు ప్రాంతాల్లోని నరసింహోరా వుకు చెందిన ఆస్తుల కూపీ లాగుతున్నారు. ఖమ్మంలో నరసింహోరావుకు చెందిన రెండు విలాసవంతమైన భవనాల్లో సోదా లు కొనసాగుతున్నాయి. ఇప్పటికే నరసింహోరావుకు చెందిన అక్రమ ఆస్తులను భారీ ఎత్తున గుర్తించినట్లు సమాచారం.

# ఉద్యమకారులను... అమర వీరుల కుటుంబాలకు సన్మానం



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ:తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం నూతన జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లు ఏర్పాటై పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిజామాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, కవులు, కళాకారులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ తదితర నాయకులు హాజరై తమ చేతుల మీదుగా ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, కవులు, కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త మాట్లాడుతూ, ప్రజలకు పాలనను చేరువ చేయడంలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. నూతన జిల్లాల ఏర్పాటు జరిగి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబ సభ్యులను, కవులు, కళాకారులను సన్మానించుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కేసీఆర్ నాయకత్వం, అమరవీరుల త్యాగాలు, ప్రజల పోరాట ఫలితమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలకు విముక్తి కలగాలంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలనే సంకల్పంతో ప్రజలను ఐక్యం చేసి, ఉద్యమం ద్వారా రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల వరకు పర్యటించి ప్రజల సమస్యలను, ఇబ్బందులను తెలుసుకున్న కేసీఆర్, రాష్ట్రం ఏర్పడిన అనంతరం పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టారని గుర్తుచేశారు. గతంలో ఉన్న 10 జిల్లాలను 33 జిల్లాలుగా విస్తరించడంతో పాటు, కొత్త మండలాలను ఏర్పాటు చేసి, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం ద్వారా స్థానిక పాలనకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ప్రజాపాలన అనేది మాటల్లో కాకుండా చేతల్లో కనిపించాలని, ప్రజలకు పాలన అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడమే నిజమైన పాలన అని బిగాల గణేష్ గుప్త అన్నారు. కొత్త జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీల ఏర్పాటుతో ప్రజలకు స్థానిక స్థాయిలోనే ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రావడంతో పాటు, అధికారులపై పని భారం తగ్గి, కొత్త ఉద్యోగ అవకాశాలు, పోస్టుల ఏర్పాటుకు కూడా మార్గం సుగమమైందని పేర్కొన్నారు. అలాగే, కొత్త జిల్లాలకు అవసరమైన ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు కేసీఆర్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో నూతన ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషి చేసిన అంశాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, కవులు, కళాకారుల పాత్ర చిరస్మరణీయమని, వారి త్యాగాలను, సేవలను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు



# ఓటు హక్కును కాలరాసే చర్యలను వెంటనే నిలిపివేయాలి

## విద్యార్థి-యువజన సంఘాల ఆధ్వర్యంలో జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం






నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ఓటు హక్కును కాలరాసే చర్యలను వెంటనే నిలిపివేయాలని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను నిజామాబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం యువజన కాంగ్రెస్, ఏ ఐ ఎస్ ఎఫ్ , ఎన్ ఎస్ యు ఐ , ఎస్ ఎఫ్ ఐ, ఏఐపీఎస్ యు, పీడీ ఎస్ యు, ఏ ఐ వై ఎఫ్, ఆర్ వై ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియలో ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యలు జరుగుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురాం నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి ప్రజాస్వామ్యం ప్రాణవాయువు అయితే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు వెన్నెముక లాంటిదని అన్నారు. అటువంటి పవిత్రమైన ఓటు హక్కును వివిధ కారణాలు చూపుతూ తొలగించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నాయని విమర్శించారు. ప్రజల ఓటు హక్కును రక్షించాల్సిన ఎన్నికల సంఘమే ప్రజలలో అనుమానాలు, భయాందోళనలు సృష్టించడం అత్యంత బాధాకరమని అన్నారు. ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయనే ఆరోపణల పేరుతో విచక్షణారహితంగా ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. నిజమైన అర్హులైన ఓటర్లను గుర్తించి చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాల్సిన బదులు, వేలాది మంది నిర్దోషి ఓటర్లను ఇబ్బందులకు గురిచేయడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్యగా అభివర్ణించారు. 2002 నాటి సాఫ్ట్‌వేర్ ఆధారంగా నమోదైన వివరాల్లో పేర్లు, ఇంటి పేర్లలో ఉన్న స్పెల్లింగ్ పొరపాట్లను సాకుగా చూపుతూ ఓటర్లకు నోటీసులు జారీ చేయడం సమంజసం కాదన్నారు. అంతేకాకుండా తాతలు, ముత్తాతల గుర్తింపు పత్రాలు సమర్పించాలని కోరడం సాధారణ ప్రజలను అనవసర ఇబ్బందులకు గురిచేసే చర్య అని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో అనుభవజ్ఞులైన బూత్ లెవల్ అధికారులు సేవలను వినియోగించ కుండా, తగిన శిక్షణ లేని సిబ్బందితో ప్రత్యేక సవరణ ప్రక్రియ నిర్వహించడం వల్ల అనేక తప్పిదాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సుమారు 13.8 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం ఉందని పేర్కొంటూ, ఇది కోట్లాది మంది పౌరుల ప్రజాస్వామ్య హక్కులను దెబ్బతీసే చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన అత్యంత ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులలో ఒకటని, దానిని పరిరక్షించడం ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనలు, నిరసనలు నిర్వహించి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మరో ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్, ఏ ఐ పీ ఎస్ యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ధబట్టు వేణురాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్, పీడీ ఎస్ యు జిల్లా అధ్యక్షులు కర్క గణేష్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుభోద్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఆర్ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి పిట్ల నరేష్, అలాగే అనిల్, సన్నీ, గోపాల్ సింగ్ ఠాగూర్, రాజు , శివ, తదితర విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అమ్మవారికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాం

### ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పట్టు చీరల పంపిణీ



ఇందూరు, బతుకమ్మ : దుర్గామాతకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నా మని ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్లు ఉదయ్ కుమార్, ప్రణయ్ కుమార్, డాక్టర్ వినయ్ కుమార్ లు పేర్కొన్నారు. నగరంలోని మిర్చి కంపౌండ్ లో గల డీఎస్ఎన్ కార్యాలయంలో అమ్మవారి మండప నిర్వాహకులకు ట్రస్టు ఆధ్వర్యంలో పట్టు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా గత పది సంవత్సరాలుగా అమ్మవారి మండపాలకు పట్టుచీరలను పంపిణీ చేస్తున్నామన్నారు. నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నియమ నిబంధనలతో నవరాత్రులను జరుపుకోవా లన్నారు. ఇందూరు నియోజకవర్గంలోని ప్రతి మండపానికి తమ వంతు సహకారంగా చీరలను అందజేస్తున్నామన్నారు. హిందూ పండుగల్లో అమ్మవారి నవరాత్రులకు ఎంతో ప్రత్యేకత ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం ఇందూరులో మండపాలు పెరుగుతున్నాయని, యువత భక్తి మార్గంలో పయనిస్తున్నారన్నారు. లోకమాత దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు మఠం పవన్, బంటు రాము, మల్కాయి మహేందర్, బంటు ప్రీతి ప్రవీణ్, ప్రసూన శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి మురళి, ధాత్రిక పరమేశ్వర్, నాయకులు పవన్ ముందడ, మారావార్ కృష్ణ, శ్రీనివాస్, బాబీ సింగ్, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# జి.జి. కళాశాలలో ఘనంగా సమాచార హక్కు చట్టం 21వ వార్షిక వారోత్సవం

ఇందూర్, బతుకమ్మ:నిజామాబాద్ నగరంలోని స్థానిక గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో శుక్రవారం సమాచార హక్కు చట్టం- 2005 యొక్క 21 వ వార్షిక వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 12అక్టోబర్ 2005 నభారత పార్లమెంట్లో సమాచార హక్కు చట్టంఆమోదం పొందిందని అన్నారు. చట్టం 21 సంవత్సరాలు పూర్తి చేసుకున సందర్భముగా వార్షిక వారోత్సవాల ముఖ్య అతిధిగా రిటైర్డు జిల్లా లేబర్ అధికారి పల్నాటి యోహాన్ పాల్గొనిసమాచార హక్కు చట్టం- 2005 పై అవగాహన కల్పించారు. పబ్లిక్ రికార్డ్స్ యాక్ట్,అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్,విజిల్ ప్రొటెక్షన్ యాక్ట్ వంటి లోతైన అంశాలను ప్రస్తావిస్తూ 103 దేశాల్లో ఆర్.టి.ఐ. విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. దేశపౌరులు ఈ సమాచార హక్కు చట్టం -2005ద్వారా గ్రామపంచాయతీ నుండి పార్లమెంట్ వరకు తమకు కావలసిన సమాచారాన్ని సంబంధిత ప్రభుత్వ కార్యాలయం నుండి తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. పౌరులు కోరిన సమాచారాన్ని30 రోజుల గడువు లోపల సంబంధిత అధికారులు ఇవ్వాల్సి ఉంటుందని,అలా ఇవ్వని అధికారులపై సెక్షన్ 18 (1),ప్రకారంగా రాష్ట్ర సమాచార కమిషన్కు ఫిర్యాదు చేసినచో ప్రతిరోజు 250 రూపాయలు చొప్పున 25వేల వరకు జరిమానా విధించే అధికారం రాష్ట్ర సమాచార కమిషన్కు ఉంటుందని తెలియజేశారు. ఈ చట్టం పరిధిలోని అధికారుల విధులు,పరిమితులు,జరిమానాలు,శిక్షలు వంటి అనేక అంశాలపై అవగాహన కలిగించారు. కళాశాల పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారి,వైస్ ప్రిన్సిపాల్,ప్రొఫెసర్ ఎస్ రంగరత్నం మాట్లాడుతూ ఈ అవగాహన కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందనిఈ సమాచార హక్కు




చట్టం,పేద ప్రజలకు ఒక "వజ్రాయుధం లాంటిదని" అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ.క్యూ. ఏ.సి. సమన్వయ కర్త రాజేష్,అడిషనల్ కంట్రోలర్ వినయ కుమార్,టి.యూ. ఈసి మెంబర్ దండుస్వామి,ఏ ఓ. రామ్ కిషన్,సూపరిండెంట్ ఉదయ భాస్కర్,ఎన్.సి.సి.అధికారి రామస్వామి,అధ్యాపక బృందం,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిజామాబాద్ మెడికవర్ ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు .ఈ వైద్య శిబిరంలో మెడికవర్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జగదీష్ చంద్రబోస్ (కార్డియాలజిస్ట్), డాక్టర్ మాలు ఆనంద్ నందకిషోర్ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ దీపక్ (ఆర్థోపెడిక్ సర్జన్) పాల్గొని సుమారు 100 మంది రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలపై తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ శిబిరంలో భాగంగా ఉచితంగా ఈసీజీ, ఎకో , రక్తపోటు , రాండమ్ బ్లడ్ షుగర్ వంటి వైద్య పరీక్షలు నిర్వహిం చారు. వయోభారంతో వచ్చే ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం, గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం, ఎముకలు మరియు కీళ్ల సమస్యల పట్ల అవగాహన కల్పించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. రిటైర్డ్ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.




# పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం

### ...డిప్యూటీ డైరెక్టర్ కే. దశరథ్ హామీ

నిజామాబాద్ సిటి, బతుకమ్మ:నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలకు సంబంధించి నిజామాబాద్ జిల్లాలో 6716 మంది సర్వీస్ పెన్షనర్లు,5556మంది ఫ్యామిలీ పెన్షనర్లు ఉండగా అందులో ఇప్పటికీ వరకు కేవలం 4.789మంది మాత్రమే నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కు సంబంధించి తమ వివరాలను ఆన్లైన్లో ప్రభుత్వానికి సమర్పించారని ,ఇంకా సగానికి పైగా పెన్షనర్లు హెల్త్ కార్డులు పొందలేదని,పాత హెల్త్ కార్డులు ఎప్పటి వరకు వినియోగించుకునేందుకు ప్రభుత్వం అనుమతిస్తుందో చెప్పలేమని తక్షణమే ప్రతి పెన్షనరు తన వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని డిప్యూటీ డైరెక్టర్ జిల్లా కోశాధికారి కే. దశరథ్ అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ , రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం పెన్షనర్స్ భవనంలో పెన్షనర్స్ గ్రీవెన్స్ డే ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డి టి ఓ దశరథ్ మాట్లాడుతూ ప్రతినెల పెన్షనర్ల కోసం వారి వద్దకే సిబ్బందితో సహా వచ్చి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అనేకమంది పెన్షనర్లు తమ సమస్యలను ముఖాముఖి డి టి ఓ , ట్రెజరరీ సిబ్బంది దృష్టికి తీసుకొని వచ్చారు. కొన్ని సమస్యలు అప్పటికప్పుడు పరిష్కరించారు. హెల్త్ కార్డులు పొందటంలో ఉన్న సమస్యలను ఆయన పరిష్కరించారు. జిల్లా అధ్యక్షులు సిర్ప హనుమాన్లు అధ్యక్షత జరిగిన ఈ సభలో ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ కే రామ్మోహన్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పి ఆర్ సి ని వెంటనే బహిరంగ పరచాలని,రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఈవీఎల్ నారాయణ మాట్లాడుతూ నగదు రహిత వైద్యాన్ని కార్పొరేటు,ప్రైవేటు ఆసుపత్రులలో ఎలాంటి



మినహాయింపులు లేకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి ఆఫీసు మొత్తం పెన్షనర్స్ భవనానికి తరలి వచ్చారు. ఈ సభలో ఇంకా జిల్లా నాయకులు ప్రసాదరావు,రాధా కిషన్,మదన్ మోహన్,నరేందర్,కృష్ణారావు,సాంబశివరావు,రాజేశ్వర్,జగన్మోహన్ ఫయాజుద్దీన్,దీన సుజనా ఎస్ టి ఓ సాయి కుమార్,ట్రెజరరీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లైన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ఇందూర్, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని ఆర్యనగర్‌లో గల ఫ్యూచర్ లైన్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను చాటిచెప్పే బతుకమ్మ పండుగను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పట్ల చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ఈ వేడుకలను నిర్వహించి నట్లు తెలిపారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, ఆటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడం తో పాటు, మన తెలంగాణ వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని డైరెక్టర్ ప్రియాంక పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, లావణ్య, గౌతమి, మాధవి, శిరిష విద్యార్థినులు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

### డైట్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను కలిసిన కృపాల్ సింగ్ సోడి



ఇందూర్, బతుకమ్మ:జపాన్ విద్యా విషయక పర్యటన ముగించుకొని విచ్చేసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ టి శ్రీనివాస్ ను పి ఆర్ టి యు తెలంగాణ?జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి మర్యాధ పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృపాల్ సింగ్ మాట్లాడుతూ మీ సేవలు అమూల్యమని మరెన్నో అవార్డులు అందుకోవాలని పిఆర్టియు తెలంగాణ పక్షాన జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి కోరారు.

## డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ అవగాహన కార్యకమానికి డిఇఓకు అహ్వానం



ఇందూర్, బతుకమ్మ: బాలకార్మిక నిర్మూలన, బాలల హక్కుల పరిరక్షణ, వలస కార్మికుల సంక్షేమానికి డ్రీమ్ స్వచ్ఛంధ సంస్థ అధ్వర్యంలో ఈ నెల 15న అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరు కావాలని నిజామాబాద్ డిఇఓ సాయా గౌడ్ ను సంస్థ ప్రతినిధులు అహ్వానించారు. శుక్రవారం డిఇఓ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి సాయ గౌడ్ ను డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శ్రీశైలం,నవీన్,రాజు లు అహ్వాన పత్రం అందిచేశారు. వ్యవసాయ రంగంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన,బాలల హక్కుల పరిరక్షణ ,కార్మికుల పిల్లల సంరక్షణ,సమాన పనికి సమాన వేతనం కల్పించడం గురించి డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తుందని కోఆర్డినేటర్ శ్రీశైలం అన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ , డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్,బాల్కొండ , కమ్మర్పల్లి మండలాలలోని 30 గ్రామాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,బాలల హక్కుల పరిరక్షణ వలస కార్మికుల సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా మండల స్థాయి, గ్రామస్థాయి,వ్యవసాయ అధికారులు,ఉపాధ్యాయులు,రైతులతో కలిసి సమావేశము ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాము అన్నారు. ఈనెల 15న ఆర్మూర్ మండలం -కోమన్ పల్లి గ్రామంలో అందరి సహకారంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది దానిలో భాగంగానే నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి సాయన్న గౌడ్ ని ఆహ్వానించినట్టు తెలిపారు. ఈ సమావేశానికి అంతర్జాతీయ కార్మిక సంస్థ జాతీయ సమన్వయకర్త రంజిత్ ప్రకాష్ గారు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారాని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లపై న్యాయవిచారణకు డిమాండ్

### న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య .



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ:ఇతర రాష్ట్రాలు, పొరుగు జిల్లాల వ్యాపారులు వచ్చి ధాన్యం కొనుగోలు చేస్తున్న వారిపై రైస్ మిల్ అసోసియేషన్ నేతలు మోహన్ రెడ్డి, దయానంద్ గుప్తాల బెదిరింపులకు పాల్పడుతున్నట్టు వస్తున్న వార్తలపై జిల్లా సిట్టింగ్ జడ్జి చేతన్యాయ విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో న్యూ డెమోక్రసీ నేత ఆకుల పాపయ్య మీడియాతో మాట్లాడుతూ..జిల్లాలో వరి కోతలు ప్రారంభమై రైతు చేతుకు వరి ధాన్యం వస్తుంది. రైతు తనకు మద్దతు ధర రావడంలేదని గిట్టుబాటు ధరలు పొందలేక పెట్టుబడి ఖర్చులు పెరగడంతో అప్పుల్లో కురుక పోతున్న అన్నదాత తమకు ఎక్కువ ధర చెల్లించే వ్యాపారికి అమ్ముకుంటే తప్పేంటని అన్నారు. అన్నదాత రైతు నోట్లో మట్టి కొట్టే వ్యాపారులను కట్టడి చేసి రైతు నిలదొక్కుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని వారు అన్నారు.వ్యాపారస్థులపై మాకు నమ్మకముంది. కానీ అక్రమ వ్యాపారస్తుల విషయంలోనే మాకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఏ సీజన్లోనైనా పంట రైతుకు చేతికి వచ్చే సమయంలో జిల్లాలో రైస్ మిల్ వ్యాపారస్తులు సిండికేట్ గా మారి ఎక్కువ డబ్బులు పెట్టి పంటను కొనవద్దని సిండికేట్ గా మారిన అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తమ అసోసియేషన్ కార్యలయంలోకి వ్యాపారిని పిలిపెంచి బెదిరించారాని సదరు వ్యాపారి ఆనాటి కాలెక్టర్ కి పిర్యాదు చేయగా కలెక్టర్ వీరిని పిలిపించి మందాలించి చివాట్లు పెట్టిన సంగతి మరచిపోయారాఅని పాపయ్య ప్రశ్నించారు. ఇప్పటికైనా మోహన్ రెడ్డి మీరు సిటింగ్ జర్జీతో నాయ్యవిచారణకు సిద్ధమా అని పాపయ్య అన్నారు. పుట్టేడు కష్టాలతో అప్పులు చేసి పంటలు పండిస్తున్న రైతు పంటలుకు వీలైతే రైతుకు లాభసాటి ధర అందించే విధంగా ప్రయత్నాలు చేయాలే తప్ప రైతులకు ఈ విధంగా అడ్డంకులు సృష్టించడం మీకు తగదని ఇతవు పలికారు. వీరి చర్యలపై జిల్లా సిట్టింగ్ జడ్జి చేత న్యాయవిచరణ జరిపించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇంకా ఈ ప్రెస్ మీట్ లో అఖిల భారత రైతుకులీ సంఘంజిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య,న్యూ డెమోక్రసీనాయకులు నీలం సాయిబాబా,శివకుమార్ సామాజిక కార్యకర్త టేక్మల్ లక్ష్మణ్,మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్టే గంగాధర్?నాయకులు ?మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ పసుపు సాగుపై గిరిజన రైతులకు అవగాహన..





కమ్మర్‌పల్లి,బతుకమ్మ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలానికి చెందిన గిరిజన పసుపు రైతుల బృందం కమ్మర్‌పల్లిలోని పసుపు పరిశోధనా కేంద్రాన్ని శుక్రవారం రోజున సందర్శించారు. విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ (ఎవిఎఫ్) సహకారంతో నిర్వహించిన ఈ అవగాహన పర్యటనలో భాగంగా రైతులకు శాస్త్రీయ, సేంద్రియ పసుపు సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పసుపు పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త, విభాగాధిపతి డా. జి. విద్య సేంద్రియ పద్ధతుల్లో పసుపు సాగు, చీడపీడలు,తెగుళ్ల నియంత్రణ విధానాలను వివరించారు. పసుపుతో విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా మార్కెట్ అవకాశాలను మెరుగుపరుచుకొని ఆదాయం పెంచుకోవచ్చని తెలిపారు. అనంతరం సేంద్రియ పద్ధతుల్లో పసుపు సాగు చేస్తున్న ప్రగతిశీల మహిళా రైతు దేవిక పొలాన్ని రైతుల బృందం సందర్శించింది. జీవామృతం, ఆవు మూత్రం, వేపపిండి తదితర సహజ పదార్థాలతో ఆమె చేస్తున్న సాగు విధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక నిపుణులు డా. కె. అప్పలరాజు, మండల ఉద్యానవన అధికారి రాజు,శ్రీనివాస్‌తో పాటు మొత్తం 15 మంది రైతులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి మరో ముందడుగు

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు నాయకులు



భీమ్ గల్, బతుకమ్మ :పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు, చొరవతో భీమ్ గల్ మండల అభివృద్ధికి గాను మరో అడుగు ముందుకు పడిందని భీమ్ గల్ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ భీమ్ గల్ పట్టణంలో నూతన తహసీల్దార్ ఆఫీస్ భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల 25 లక్షలు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి రూ. 1 కోటి 75 లక్షలు మంజూరు కోసం కృషి చేయడం హర్షణీయమన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా భీమ్ గల్ మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు, పరిపాలన సౌకర్యాలు మెరుగుపడనున్నా యన్నారు. ఈ సందర్భంగా నిధుల మంజూరుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిలకు మండల కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మున్సిపల్ చైర్మన్,బొదిరే నాగమణి స్వామి వైస్ చైర్మన్, చంటి లతా జేజే నరసయ్య మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ గోపాల్ నాయక్ సుంకారి సురేష్ మేకల శ్రీనివాసు భూక్య రవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చలో జంతర్ మంతర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### ఎఐఎస్‌ఏ జిల్లా కన్వీనర్ విఠల్ డిమాండ్

కామారెడ్డి, బతుకమ్మ:ఓటు చోరీ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌ను పదవి నుంచి తొలగించి అరెస్ట్ చేయాలి. ఎఐఎస్‌ఏ జిల్లా కన్వీనర్ జివిఎం విఠల్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కు పరిరక్షణ కోసం నిర్వహించే చలో జంతర్ మంతర్ కార్యక్రమాన్ని విద్యార్థులు ,యువత ,ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జీవీఎం విఠల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జీవీఎం విఠల్ మాట్లాడుతూ దేశంలో ఓటర్ల జాబితా,ఓటు హక్కు,ఎన్నికల పారదర్శకతకు సంబంధించి వ్యక్తమవుతున్న అనుమానాలు,ఆరో పణలపై ఎన్నికల సంఘం సమ గ్రంగా విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ జరిగిందనే ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ నిర్వహించి,బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కల్పించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొంటూచీఫ్ ఎలక్షన్ కమిషనర్‌పై వచ్చిన ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని,చట్టపరమైన ఆధారాలు ఉంటే పదవి నుంచి తొలగించి అరెస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని జీవీఎం విఠల్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని,ప్రతి ఓటరుకు తన ఓటు విలువపై నమ్మకం ఉండాలని అన్నారు. ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత,జవాబుదారీతనం పెంపొందించేందుకు విద్యార్థులు,యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాబట్టి విద్యార్థులు,యువత,ప్రజాస్వామ్యవాదులు చలో జంతర్ మంతర్ కార్యక్రమంలో పాల్గొని ఓటు హక్కుల పరిరక్షణ కోసం తమ గళాన్ని వినిపించాలని కోరారు.



# పేదలకు ఇచ్చిన నోటీసులో వెనక్కి తీసుకోవాలి

## ఫారెస్ట్ ఆఫీస్ సిపిఎం ధర్నా

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ: నిజామాబాద్ నగరంలోని 10 వ డివిజన్ లోని దోడ్డి కోముంయ్య కాలనీలో పేధలు నివశిస్తున్న స్థలం ఆటవి శాఖదే అని దానిని వేంటనే ఖాలీ చేయాలని ఆటవి శాఖ నోటిసుల పై సిపియం నిరసన వ్యక్తం చేసింది. శుక్రవారం నిజామాబాద్ డిఎఫ్ఓ కార్యాలయం వద్ద సిపిఎం నగర కమిటి అధ్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బెజ్జం సుజాత. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ద వెంకటరమణ మాట్లాడుతూ ... 2005లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపెధలకు ఇళ్లస్థలాల పోరాటం చేసి సర్వేనెంబర్ 2164 లో పేదవారితో గుడిసెలు వేయించటం జరిగిందన్నారు. అనేక రూపాల పోరాటం అనంతరం నాటి కలెక్టర్ రామాంజనేయులు వచ్చి నిరుపేదలు మాత్రమే ఉండండి అని చెప్పారు అప్పటినుంచి అక్కడే నివసిస్తున్నారు. ఆ ఏరియా కు దొడ్డి కొమరయ్య నగర్ అని సిపిఎం పార్టీ నామకరణం చేసింది మున్సిపాలిటీలో రెవెన్యూలో






దొడ్డు కొమర నగర్ గానే పిలవబడుతుంది అని గుర్తు చేశారు. ఇప్పటికి అధికారికంగా బోర్డులు కూడా పెట్టారు, సిసి రోడ్లు వేశారు, మురికి కాలువలు, మంచినీటి సౌకర్యాలు, కరెంటు స్తంభాలు వేయడం జరిగింది. 22 సంవత్సరాల తర్వాత ప్రస్తుతం ఫారెస్ట్ ఆఫీసు వాళ్ళు ఈ స్థలం మాది 21 కంపార్ట్మెంట్లో ఉంది ఇది ఖాళీ చేసి వెళ్ళండి లేకపోతే చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం 1967 చట్టం ప్రకారం 20 సెక్షన్ 58 సెక్షన్ల ప్రకారం నాన్ బేలబుల్ కేసులు పెడతావని బెదిరిస్తున్నారు అన్నారు. ఈ విషయంలో డి ఎఫ్ ఓ కు విషయాలు చెప్పడం జరిగిందన్నారు. ఆయన2005 నుండి 2014 వరకు నివాసం ఉన్న వారిని తొలగించము అని చెప్పారు. అక్రమాలు పాల్పడుతూ , కబ్జాలతో ఫారెస్ట్ ఏరియాను అమ్ముకుంటున్నారు 2014 తరువాత చలవిడిగా స్థలం కబ్జా చేస్తూ అమ్ముకుంటూ ఉన్నారు కాబట్టి అమ్మినవారు ఎవరైనా సరే మా దృష్టికి తీసుకు వస్తే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డీఎఫ్ఓ అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు యశోద, రజియా, పంచ పూల, సుందర్ బాయ్, సంగీత, మాజిద, నాజియా బస్తీ వాసులు తదితరులు





## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ రాజాగౌడ్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) రాజాగౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన మర్యాదపూర్వకంగా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ఎస్.కిరణ్ కుమార్ పదవీ విరమణ చేయగా, ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా కొనసాగుతున్న రాజాగౌడ్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ప్రభుత్వం ఇటీవలే పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకు ఆయన శుక్రవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్ఓ గీత, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కలిసి స్వాగతం పలికారు. కాగా, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ఇదివరకు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని బాన్సువాడ, బోధన్, ఆర్మూర్ లలో రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్.డీ.ఓ)గా విధులు నిర్వర్తించారు.

# నిజామాబాద్ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నూతన కార్యవర్గం ఏర్పాటు

## తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నీరడీ లక్ష్మణ్

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ:రెండు తెలుగు రాష్ట్రాల ఇన్చార్జి మేజర్ చంద్రకాంత్ ఆదేశాల మేరకు నిజామాబాద్ రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నీరడీ లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భీమ్ రావు అంబేద్కర్ ఆర్.పి.ఐ జాతీయ అధ్యక్షులు నాయకత్వం ను బలపరుస్తూ రెండు రాష్ట్రాల ఇన్చార్జి మేజర్ చంద్రకాంతే ఆదేశాల మేరకు నిజామాబాద్



రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నూతన కార్యవర్గం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లా అధ్యక్షునిగా కొయ్యాడ రాజ్ కుమార్,ఉపాధ్యక్షునిగా మద్దెల సంతోష్ ,ప్రధాన కార్యదర్శిగా బోడ ప్రమోద్,కోశాధికారిగా తోట ఒడ్డెన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీగా దండు రమేష్,జిల్లా



కార్యదర్శిగా గుగ్గిల లక్ష్మణ్,జిల్లా ఈసీ కమిటీ సభ్యులుగా అరుణ,కవిత యాదవ్,జిల్లా మహిళా అధ్యక్షురాలుగా తార,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షునిగా మల్లేష్,జనరల్ సెక్రటరీగా మోతే శ్రీనివాస్,ఉపాధ్యక్షునిగా షేక్ హైమద్ లకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నీరడీ లక్ష్మణ్ నియామక పత్రాలను అందజేశారు.

## బాల్కొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

బాల్కొండ, బతుకమ్మ;తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంతో వైభవంగా జరిగాయి. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ సంబరాల్లో విద్యార్థినులు, మహిళా సిబ్బంది సాంప్రదాయ వస్త్రధారణతో హాజరై, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు.

ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వేణుగోపాల స్వామి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అస్తిత్వానికి, ప్రకృతి ఆరాధనకు బతుకమ్మ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రాంగణంలో బతుకమ్మలను మధ్యలో ఉంచి, విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు చప్పట్లు కొడుతూ, సాంప్రదాయ పాటలతో ఉత్సాహంగా నృత్యం చేశారు. “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..” అంటూ సాగిన ఆటపాటలతో కళాశాల ఆవరణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బందితో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## అదనపు కలెక్టర్ వి.భుజంగరావు

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సూచించారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలను పురస్కరించుకుని హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాన్ని నిజామాబాద్ కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ నేతృత్వంలో ఆయా శాఖల అధికారులు ఎల్.సీ.డి తెరపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. సమాచార హక్కు చట్టం అమలు ఆవశ్యకతపై రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, ఇతర అతిథుల ప్రసంగాలను ఆలకించారు. ఆర్.టి.ఐ అమలుపై చేయించిన ప్రతిజ్ఞలో అన్ని శాఖల పీఐఓలు, ఏపీఐఓలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ, పౌరులు కోరిన సమాచారాన్ని సకాలంలో అందిస్తామని, స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారాన్ని పౌరులకు



అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తామని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సమాచార చట్టాన్ని పక్కాగా అమలు చేస్తూ, నిజామాబాద్ జిల్లాకు కూడా అవార్డులు సాధించి ప్రత్యేక గుర్తింపు తేవాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిర్ణీత గడువు లోపు



సమాచారాన్ని అందిస్తూ, రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో అప్పీలేట్ అథారిటీ చేపట్టే చర్యలకు గురి కావాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి గీత, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జుక్కల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

## పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

మద్నూర్ ,బతుకమ్మ :ప్రజాపాలనను ప్రజల ముంగిటకే అందించడమే లక్ష్యంగా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు శుక్రవారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మద్నూర్, బిచ్కుంద మండలాల్లో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా శేఖాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేశారు. మద్నూర్ మండలం శేఖాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. గ్రామంలోని అర్హులైన పేద ప్రజలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం, పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ఇందిరమ్మ ఇల్లు” నిర్మాణానికి ఆయన ఘనంగా భూమిపూజ చేశారు. బిచ్కుంద మండలం వాజిద్ నగర్ గ్రామంలో రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా, పారదర్శకంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.











# సంస్కార భారతీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ :సంస్కార భారతి ఇందూరు ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు శ్రీ సాయి విద్యానికేతన్ (కంజర) గ్రామం లో,సాహితీ విద్యానికేతన్ బోర్గం(పి ), రామకృష్ణ విద్యానికేతన్ ఇందూర్ జిల్లా కేంద్రంలో బతుకమ్మ సంబరాలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శాస్త్రీయంగా ప్రకృతిలో లభించే పువ్వులతో సహజంగా తయారు చేసిన బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అలాగే సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ పాటలు ఆలపించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రాంత కార్యదర్శి చామకూర శ్రీనివాస్ ఇందూరు మహానగర్ కార్యదర్శి, సముద్రాల మాధురి మాత శక్తి కన్వీనర్,బీ వరలక్ష్మి, ప్రచార ప్రముఖ్ బెజుగం శ్రీకాంత్,నాగుర్తి శంకర్ ఇందూర్ జిల్లా కన్వీనర్ , నాగనాథ్ గుప్తా ఉపాధ్యక్షులు, అవన్ కుమార్, సాయరెడ్డి పాల్గొన్నారు.

# రబీలో ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురవడంతో జలాశయాలలో నీటి వనరులు తక్కువ మోతాదులో అందుబాటు లో ఉన్నందున రబీ సీజన్లో రైతులు ఆరుతడి పంటలే సాగు చేసేలా విస్తృత స్థాయిలో అవగాహన కలిగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వీబీ జీరాంజీ పనులకు పెద్ద ఎత్తున కూలీలు వస్తున్నందున దీర్ఘకాలంలో ఉపయోగపడే పనులను చేపట్టాలన్నారు. తెలంగాణకు జలసిరి కార్యక్రమంలో భాగంగా పంట కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణం పెద్ద ఎత్తున చేపట్టి జల సంరక్షణకు కృషి చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి వృధా జరగకుండా చూడాలన్నారు. వర్షపాతం, ఇతర శాఖల సమగ్ర వివరాలను నిర్దేశిత సమయంలోగా అందజేయాలని ఆదేశించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాభావం వల్ల జలాశయాలలో నీటి నిల్వలు సరిపడా లేకపోవడంతో పాటు భూగర్భజలాలు కూడా పడిపోయే అవకాశం ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వరి సాగు చేస్తే ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉన్నందున క్షేత్రస్థాయిలో రైతులకు వాస్తవ పరిస్థితి వివరిస్తూ ఆరుతడి పంటలు విత్తుకునేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, డీఆర్ఓ గీత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





భీమ్ గల్, బతుకమ్మ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను భీమ్ గల్లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ విద్యార్థినులు, ఉపాధ్యాయినులు బతుకమ్మ చుట్టూ ఆడి పాడి సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ డాక్టర్ షఫీ షేక్ మా ట్లాడుతూ బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ఇది తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు, ఐక్యతకు, మన సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు.విద్యార్థులకు చదువుతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను తెలియజేయడం విద్యాసంస్థల బాధ్యత అని తెలిపారు. ఇలాంటి వేడుకల ద్వారా చిన్నారుల్లో సాంస్కృతిక విలువలు, ఐకమత్యం, పరస్పర గౌరవం పెంపొందుతాయని అన్నారు. మన సంస్కృతిని కాపాడుకుందాం -- మన సంప్రదాయాలను భావితరాలకు అందిద్దాం అని షేఫీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపొందిన ఆర్టీసీ యూనియన్ నాయకుల సంబరాలు అంబరని అంటాయి



నందిపేట్ బతుకమ్మ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ విలీన ప్రక్రియంలో భాగంగా శుక్రవారం రోజున యూనియన్ ఎన్నికల లొ తలపడినిజామాబాద్ జిల్లా కు చెందిన టీఎంయు ఈయూ మిత్రపక్ష నాయకులు గణ విజయం సాధించి బాణా సంచాలు కాల్చి రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నరు గెలుపొందిన నాయకులు జి ఎస్ రెడ్డి జోనల్ అధ్యక్షులు. నర్సయ్య రీజినల్ అధ్యక్షులు. మాక్లూర్ శేఖర్ రీజినల్ కార్యదర్శి. నిజామాబాదు డిపో కార్యదర్శి గా సురేందర్ ఎన్నికయ్యారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం



ఇందల్వాయి,బతుకమ్మ :మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన ఇందల్వాయి మాజీ సర్పంచ్ పాశం కుమార్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా వ్యవహరించి ఉద్యమం మనుగడను ప్రజలకు వివరించడంలో చురుకుగా పాల్గొనడం జరిగిందని గుర్తు చేస్తూ,,, శుక్రవారం ఇందల్వాయి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాశం కుమార్ను మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సన్మానించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో ఇబ్బందులు, ఆటంకాలు ఎదుర్కొంటూ, కేసులకు భయపడకుండా పోరాటం కొనసాగించిన ఉద్యమకారులను పార్టీ ఎప్పటికీ గుర్తించి గౌరవిస్తుందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాశం కుమార్తో పాటు డిచ్పల్లి మండలానికి చెందిన శేఖర్, సక్కరికొండ కృష్ణ, సిరికొండ తోట రాజన్న తదితరులు ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని గుర్తుచేశారు. అలాగే ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి వంటి నాయకులు సైతం తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.తెలంగాణ కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులను పక్కనెట్టి, ప్రస్తుతం కొందరు తామే ఉద్యమం చేశామంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శలు చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. భవిష్యత్తులో జరిగే పోరాటాల్లోనూ ఉద్యమకారులకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంబాద్ రూరల్ టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి బాజిరెడ్డి జగన్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు దాసు, మాజీ సర్పంచ్ లు అంబర్ సింగ్, శెట్టి బీరేష్, సుధాకర్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జనన, మరణ ధ్రువపత్రాల కోసం నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి

### తహసీల్దార్ జి. బాలయ్య



ఇందల్వాయి,బతుకమ్మ :ఇందల్వాయి మండల తహసీల్దార్ కార్యాలయంలో జనన, మరణ ధ్రువపత్రాల జారీకి సంబంధించి నోటిఫికేషన్ నంబర్ 27 ప్రకారం 2026 ఆగస్టు 6 నుంచి నిబంధనలు అమల్లోకి వచ్చినట్లు తహసీల్దార్ శుక్రవారం వివరాలను వెల్లడించారు ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ఇందల్వాయి తాసిల్దార్ జి. బాలయ్య వెల్లడించిన వివరాలు
రెండేళ్లలోపు జనన, మరణ ధ్రువపత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని, రెండేళ్లకు పైబడిన జనన, మరణాల నమోదు కోసం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు తప్పుడు పత్రాలను సమర్పించి కార్యాలయాన్ని మోసం చేయవద్దని హెచ్చరించారు. ఇందల్వాయి మండల ప్రజలు ఈ నిబంధనలను గమనించి, సంబంధిత విధానంలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ జి. బాలయ్య కోరారు.

# కేసీఆర్ పదేళ్ల పాలనపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్, కేటీఆర్‌లపై కాంగ్రెస్ బురదజల్లుడు**

**మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**




నిజామాబాద్ ప్రతినిధి, బతుకమ్మ గత బీయర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ పాలనలో ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని, ఇన్ని కావన్ని అవన్నీ తెలియని వారు లేరాలని అలాంటి స్వర్ణయుగ పాలన పై అసత్య ప్రచారాలను చేస్తున్నారని అలాంటి ప్రచారాలను మానుకోవాలని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హెచ్చరించారు . అప్పటి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలో నూతన జిల్లాల పునర్విభజన జరిగి అక్టోబర్ 11 నాటికి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నిజామాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అధ్యక్షత వహించగా, ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఎవరూ ఊహించని రీతిలో 14-15 ఏళ్లపాటు అలుపెరగని ఉద్యమం చేసి, యావత్ తెలంగాణ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చి, ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన అపర చాణక్యుడు కేసీఆర్ అని వేముల కొనియాడారు. నాడు ఉద్యమంలో స్వార్థం లేకుండా పోరాడిన జేఏసీ చైర్మన్లు చారి(ఆర్మూర్ ), గట్టు ఈశ్వర్(భీమ్ గల్), రహీం(బాల్కొండ), గణేష్ గుప్తా (కమ్మర్పల్లి ), జ్ఞానేశ్వర్ (వేల్పూర్) తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను సన్మానించారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబ సభ్యులను కుడా గౌరవంగా సన్మానించి వారికి ప్రశాంత్ రెడ్డి పాదాభివందనం చేసారు. వారికీ సదా అండగా నిలవాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశించారని తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు అందని పరిపాలనను అందరి చెంతకు చేర్చేందుకు కేసీఆర్ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే 10 జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా విస్తరించారని, సుమారు 140కి పైగా నూతన మండలాలు, 27 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసి పరిపాలన వికేంద్రీకరణ చేశారని వివరించారు. కలెక్టరేట్లు, మండల కేంద్రాలు ప్రజలకు చేరువ కావడంతో పెన్షన్లు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ చేరాయని, ఆ పదేళ్ల పాలన తెలంగాణకు స్వర్ణయుగంగా విలసిల్లిందని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా నిలిచిపోయి తీవ్ర విద్యుత్ సంక్షోభం తలెత్తిందని ఆరోపించారు. కొత్తగూడెంలో 800 మెగావాట్లు, భద్రాద్రిలో 540 మెగావాట్లు, యాదాద్రిలో 3,400 మెగావాట్లు (మొత్తం 4,000 మెగావాట్లలో కేవలం 600 మెగావాట్లే ఉత్పత్తి అవుతోంది) కలిపి దాదాపు 5,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి బొగ్గు కొరత వల్ల ఆగిపోయిందని గణాంకాలతో వివరించారు. ఫలితంగా గ్రామాల్లో, నగరాల్లో రోజుకు నాలుగైదు సార్లు విద్యుత్ కోతలు విధిస్తూ ప్రజలను, రైతులకు సాగునీరు అందక అల్లాడేలా చేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 400 కొనుగోలు కేంద్రాలు తెరిచామని కాగితాల్లో ప్రకటనలు ఇస్తున్న ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో రైతులకు కనీస భరోసా ఇవ్వలేకపోతోందన్నారు. ప్రభుత్వంపై నమ్మకం లేక రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావడానికి సంకోచిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 1న సుమారు 400 కేంద్రాలను తెరిచి పదిరోజులు కావస్తున్నా ఒక్కరంటే ఒక్క రైతు కూడా ధాన్యం అమ్మడానికి తేలేదంటే, ఈ సర్కారుకు విశ్వసనీయత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు పూర్తిగా నమ్మకం కోల్పోయారని చెప్పడానికి నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చు.

కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడం లేదంటే వానకు కొట్టుకుపోవడం, నెలల తరబడి నిరీక్షించడం తప్ప ఫలితం ఉండదని అన్నదాతలకు అర్థమైపోయింది కాబట్టే రైతులు దళారులకే తెగనమ్ముకుంటున్నారని, వెలవెలబోతున్న కొనుగోలు కేంద్రాలు కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శనమని, బోనస్ ఇవ్వాల్సి వస్తుందని కొనుగోళ్ల బాధ్యతలను గతంలోనే గాలికొదిలేశారన్నారు. గతంలో ప్రభుత్వానికి అమ్మిన నెల రోజుల వరకు పైసలు రాని పరిస్థితులను రైతులు గురుతు చేసుకుంటున్నారని..ప్రస్తుత పరిస్థితుల్లో అసలు పైసలు వస్తాయో రావో అన్న ఆందోళనతో దళారులకు అమ్ముకుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. గతంలో కేసీఆర్ పాలనలో ధాన్యం విక్రయించిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమయ్యేదని, నేడు కొనుగోలు ప్రక్రియకు మూడు నెలల సమయం పడుతుండటంతో, అలాగే క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన రూ. 500 బోనస్ ఇవ్వడం లేదని, బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో విధిలేక రైతులు దళారులకు, మిల్లర్లకు ధాన్యం అమ్ముకోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ. 4,000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2,500, తులం బంగారం, రూ. 500 బోనస్ వంటి హామీలను అమలు చేయలేక, ప్రజా వ్యతిరేకత నుంచి తప్పించుకోవడానికే రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని వేముల ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ 2006 నుంచి కష్టపడి వ్యవసాయం చేసుకుంటున్న 67 ఎకరాల భూమిపై అసెంబ్లీ వేదికగా 1,000 ఎకరాలు, 700 ఎకరాలు అంటూ పొంతనలేని అబద్ధాలు ప్రచారం చేశారని, సర్వేలు చేయించినా దళితుల భూమి ఒక్క ఇంచు కూడా ఆక్రమణకు గురికాలేదని తేలిందన్నారు. అలాగే కేటీఆర్ 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన సర్వీస్ అపార్ట్‌మెంట్ల వ్యాపారానికి సంబంధించిన అన్ని పన్ను లెక్కలు పారదర్శకంగా ఉన్నాయని తెలిపారు.

ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ ఆస్తులపై వేముల తీవ్రస్థాయిలో ఎదురుదాడి చేశారు. కేవలం రెండు మూడేళ్లలోనే రేవంత్ రెడ్డి భార్య పేరిట సుమారు రూ. 6,000 కోట్ల విలువైన హ్యుందాయ్ షోరూమ్‌లు ఎక్కడి నుంచి వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదో తరగతి కూడా ఉత్తీర్ణులు కాని ఆయన సోదరుడు రెండు మూడేళ్ల వ్యవధిలో రూ. 1,000 కోట్ల పెట్టుబడితో ఏరోస్పేస్ విడిభాగాల పరిశ్రమను ఎలా స్థాపించారో చెప్పాలన్నారు. సుమారు 50 అంతర్జాతీయ పాఠశాలలు ఎలా ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. రూ. 200 కోట్ల నష్టాల్లో ఉన్న మెడికవర్ ఆసుపత్రి వాటాలను రెండున్నరేళ్లలో రూ. 13,200 కోట్లకు ఎలా విక్రయించగలిగారో ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ నేతల ఆస్తులతో పాటు రేవంత్ రెడ్డి కుటుంబ ఆస్తులపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కేటీఆర్ సవాల్ విసిరి 15 రోజులు దాటినా ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఈ అవినీతి లెక్కలను బయటపెట్టినందుకు బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌పై అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని ఖండించారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందని వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో రైతు వేదికలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, సబ్‌స్టేషన్లు నిర్మించామని తెలిపారు. గత ప్రభుత్వాలు 20 ఏళ్లుగా నిర్లక్ష్యం చేసిన బైపాస్ రోడ్డును తాను ఆర్‌డబీ మంత్రిగా ఉన్నప్పుడు రూ. 12 కోట్లతో ఫోర్‌లైన్ రోడ్డుగా మార్చామని గుర్తుచేశారు. రూ. 93 కోట్ల వ్యయంతో మాధవనగర్ బ్రిడ్జి (ఆర్వోబీ) మంజూరు చేయగా, అందులో రాష్ట్ర ప్రభుత్వమే రూ. 63 కోట్లు భరించిందని, రైల్వే శాఖ కేవలం రూ. 30 కోట్లు మాత్రమే ఇచ్చిందని వెల్లడించారు. జిల్లా కేంద్రంలో రూ. 50 కోట్లతో సమీకృత కలెక్టరేట్ భవనం, రూ. 50 కోట్లతో కళాభారతి ఆడిటోరియం, కేటీఆర్ చొరవతో ఐటీ హబ్, రూ. 10 కోట్లతో న్యాక్ (ఎన్ ఏ సీ ) సెంటర్ భవనం, నగర సుందరీకరణ పనులు చేపట్టామని వివరించారు. గత ప్రభుత్వం చేసిన పనుల్లో మిగిలిన 20-30 శాతం పూర్తి చేయడం చేతగాక, ప్రస్తుతం రోడ్లపై గుంతలు పూడ్చడం, వీధి దీపాలు వేయడం కూడా చేయలేకపోతున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిన తెలంగాణ, నేడు రేవంత్ రెడ్డి పాలనలో 12వ స్థానానికి పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీలు చేయించుకున్న అంతర్గత సర్వేల్లోనూ బీఆర్ఎస్ పార్టీ 70 నుంచి 80 శాతం స్థానాలు గెలుచుకుని తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టమైందని ధీమా వ్యక్తం చేశారు. పోలీసుల వేధింపులతో ప్రజాస్వామ్య నిరసనలను అణచివేయలేరని, భీమ్‌గల్‌లో ఆత్మహత్య చేసుకున్న బాధితుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తుంటే తనను హైదరాబాద్‌లోనే అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్న అధికారుల వ్యవహారశైలిని ఎండగడతామని, ప్రజాస్వామ్యబద్ధంగా తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడకుండా కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ గుప్తా,విజి గౌడ్, విఠల్ రావు, నీతు. కిరణ్, బాజిరెడ్డి జగన్, నూడా మాజీ చైర్మన్ ప్రభాకర్, జిల్లా వ్యాప్తంగా బీయర్ఎస్ శ్రేణులు, అమరవీరుల కూటింబాలు, ఉద్యమ జె ఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం అల్పాహారంలో ఇవి తింటున్నారా? రోజంతా నీరసం వస్తుంది..!

వెబ్‌డెస్క్, బతుకమ్మ:కొన్ని రోజుల్లో ఎంతో ఉత్సాహంగా అనిపిస్తే.. మరికొన్ని రోజుల్లో అలసట, నీరసం వెంటాడుతుంటాయి. ఏ పని చేయాలన్నా ఆసక్తి ఉండదు. ఇలా ఎందుకు జరుగుతుందో చాలాసార్లు అర్థం కాదు. దీనికి వాతావరణాన్ని కారణంగా కొందరు భావిస్తారు. అయితే ఉదయం మనం తీసుకునే అల్పాహారం మన జీవక్రియపై ప్రభావం చూపుతుందని పోషకాహార నిపుణురాలు అంజలి ముఖర్జీ చెబుతున్నారు. పాన్‌కేకులు, పాలతో తృణధాన్యాలు, ఇడ్లీ, దోశ, ఉప్మా, పోహా లేదా పండ్ల రసం వంటి అల్పాహారం రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతాయని ఆమె వివరించారు. ఇలాంటి అల్పాహారం తీసుకున్నప్పుడు రక్తంలో చక్కెర పెరిగి, ఆ తర్వాత ఒక్కసారిగా పడిపోతుందని ఆమె తెలిపారు. ఇలాంటి అల్పాహారం తిన్న వెంటనే కొంతసేపు కడుపు నిండినట్లు అనిపించినప్పటికీ, త్వరగానే మళ్లీ ఆకలి వేస్తుందని చెప్పారు. ఉదయం అల్పాహారంలో ఎక్కువ ప్రొటీన్ తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుందని, ఆహారంపై వచ్చే కోరికలను నియంత్రించడంలో సహాయపడుతుందని ఆమె సూచించారు.

### ప్రొటీన్లు ఉండే ఆహారాలు..

అల్పాహారంలో గుడ్డు భుర్జీ, టోఫు భుర్జీ, పనీర్ భుర్జీ, శనగపిండి చీలా వంటి సులభమైన ఆహారాలను ఆమె సూచించారు. ప్రొటీన్ అధికంగా ఉండే అల్పాహారం కండర ద్రవ్యరాశిని కాపాడుకోవడంలో, ఆహారంపై వచ్చే కోరికలను నియంత్రించడంలో, జీవక్రియకు మద్దతు ఇవ్వడంలో సహాయపడుతుందని ఆమె పేర్కొన్నారు. రోజును ప్రొటీన్‌తో ప్రారంభించాలని, జీవక్రియ అందుకు కృతజ్ఞతలు చెబుతుందని ఆమె అన్నారు. అంతకుముందు ఇచ్చిన వివరణల్లోనూ రోజంతా ఉండే అలసటను తగ్గించుకోవడానికి రోజువారీ ఆహారం, జీవనశైలిలో కొన్ని సులభమైన మార్పులు చేసుకోవాలని అంజలి ముఖర్జీ సూచించారు. పాలకూర, కాలే, మెంతికూర వంటి ఆకుకూరలతోపాటు బెర్రీలు, సిట్రస్ పండ్లు వంటి రంగురంగుల పండ్లను ఆహారంలో చేర్చుకోవాలని ఆమె సూచించారు.

### పనీర్‌ను ఇలా తీసుకోవాలి..

రోజును పండ్లతో ప్రారంభించి, ఆ తర్వాత ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. రోజును పండ్లతో ప్రారంభించాలని, పండ్లు తిన్న గంట తర్వాత కూడా ఆకలిగా ఉంటే ఒకటి లేదా రెండు గుడ్లు తీసుకోవచ్చని, కావాలనుకుంటే గుడ్డులోని తెల్లసొన మాత్రమే తీసుకోవాలని అన్నారు. అయితే మొత్తం గుడ్డు కూడా మంచిదేనని, ఆ తర్వాత టోస్ట్‌తోపాటు టమాటా, క్యారెట్, బీట్‌రూట్ రసం లేదా బూడిద గుమ్మడికాయ రసం తీసుకోవచ్చని సూచించారు. శాకాహారులు ఉదయం సుమారు 100 గ్రాముల పనీర్‌ను ఉప్పు, మిరియాల పొడి వేసి పెనంపై కాల్చుకుని తినవచ్చని, లేదా పనీర్ పరాఠా, పనీర్ భుర్జీ తీసుకోవచ్చని ఆమె సూచించారు. దీంతోపాటు ఒక గ్లాస్ కూరగాయల రసం తీసుకోవచ్చని తెలిపారు. పోషక అవసరాలను తీర్చడంతోపాటు శక్తి స్థాయిలను ఎక్కువగా ఉంచే అల్పాహారమే సరైన అల్పాహారం అని ఆమె వివరించారు.

